తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, జులై 28, 2025 | సంపుటి-1 సంచిక-228 పేజీలు- 11
The Largest Readers Local Digital Daily

## ఫుట్ పాత్ ఆక్రమణ



- యథేచ్ఛగా రహదారి పక్కనే వ్యాపారాలు
- పాదాచారులకు తప్పని ఇక్కట్లు
- పానీపూరి బండ్లు, హోటళ్లు ఏర్పాటు
- గుమ్మడిదల నుండి అన్నారం వరకు అదే తంతు..
- మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు తీసుకునేనా?

4






## గజానికి వెయ్యి
# ఇంటి నంబర్‌కు రూ.లక్ష!

### ఇంద్రేశం పంచాయతీ చిన్నబాస్ అవినీతి లీలలు

- లబోదిబోమంటున్న భవన నిర్మాణ వ్యాపారులు
- అనుమతుల పేరుతో పీల్చిపిప్పి చేస్తున్న వైనం
- గెజిట్ పేరుతో లక్షల్లో దండుకుంటున్న అధికారి ?
- విచారణకు వచ్చే అధికారులను మచ్చిక చేసుకోవడంలో దిట్ట
- తనిఖీల పేరుతో భారీ ఎత్తున వసూళ్ళు
- చిన్నబాస్ ఆగడాలకు అంతే లేదంటున్న బిల్డర్లు
- సిరి కథనాలపై హర్షం వ్యక్తం చేస్తున్న బాధితులు

3





గ్రామ పంచాయతీల్లో అక్రమ కట్టడాలు పంచాయతీ అధికారులకు కాసులు కురిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ అనుమతులు జారీచేస్తూ కోట్ల రూపాయలు గడిస్తున్నారు. పటాన్‌చెరు మండల పరిధిలోని ఇంద్రేశం గ్రామ పంచాయతీలో గత ఐదేళ్లలో పెద్దఎత్తున నిర్మాణాలు పుట్టుకొచ్చాయి. జాతీయ రహదారికి, ఔటర్‌రింగ్ రోడ్డుకు మధ్యలో ఉన్న ఇంద్రేశం గ్రామ పంచాయతీల్లో అపార్ట్‌మెంట్లు, కాలనీలు బిల్డర్లకు కాసులు కురిపిస్తున్నాయి. జీప్లస్ 2 పేరుతో అనుమతులు తీసుకుని ఏకంగా ఐదంతస్తులు వేస్తున్నారు. నిబంధల ప్రకారం అక్రమ లేఅవుట్లలో నిర్మాణాలు చేపట్టేందుకు విధిగా హెచ్‌ఎండీఏ నుంచి ఎల్‌ఆర్‌ఎస్ తుది సర్టిఫికెట్ పొందాల్సి ఉంటుంది. అలాంటి నిబంధనలు పట్టించుకోకుండానే పంచాయతీ అధికారులు అనుమతులపై సంతకాలు చేస్తున్నారు. ప్రత్యేకంగా ఇంద్రేశం పంచాయతీలో చిన్నబాస్ వ్యవహారం మరీ శృతిమించి పోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. గజానికి వెయ్యి...ఇంటి నంబర్‌కు లక్ష చొప్పున వసూలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో కూడా అతనిపై అనేక అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. అయినా ఉన్నతాధికారులు అతన్ని బదిలీ చేయడమో, చర్యలు తీసుకోవడమో చేయకుండా అందినకాడికి దండుకుంటూ జేబులు నింపుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

## 10కె రన్

- మంచి ఆరోగ్యానికి వాకింగ్ తప్పనిసరి
- రన్నింగ్, యోగా, స్విమ్మింగ్ దినచర్యలో భాగం కావాలి
- ఆరోగ్యమే మహాభాగ్యం
- మనిషి ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు
- రంగనాయక సాగర్ పై థర్డ్ ఎడిషన్ మారథాన్
- పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది

5





## మెన్యూ పాటించాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించాలి
- ఎమ్మెల్యే సంజీవరెడ్డి

2

## మా ఊరు ఎవరికి?

అందరి దృష్టి పంచాయతీ రిజర్వేషన్లపైనే

- ఎవరికి దక్కుతోందోనని సర్వత్ర ఉత్కంఠ
- ఫోన్లలో నాయకులు, ప్రజలు ఆరా
- ఆశావహుల ఎదురుచూపులు!

5



## పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలి

- కాపీ జరగకుండా ప్రత్యేక చర్యలు
- జీపీఓ, లైసెన్స్ సర్వేయర్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్
- పోలీసుల బందోబస్తు నడుమ ఎగ్జామ్స్ నిర్వహణ

4

# మెనూ పాటించాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించాలి
- సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉంచాలి
- ఎమ్మెల్యే సంజీవరెడ్డి.
- నల్లవాగును పరిశీలించిన కట్ట నాణ్యతపై ఆరా



**నారాయణఖేడ్ జూలై 27 (సిరి న్యూస్):** నియోజకవర్గం సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు గ్రామంలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ను సందర్శించిన నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.ఈ సందర్భంగా విద్యార్థులను అడిగి వసతులు ఎలా ఉన్నాయి.సరియైన భోజనం అందుతుంద అని తెలుసుకున్నారు. వారికి అందుతున్న ఆహారం, వసతి, ఇతర సౌకర్యాలపై అక్కడ ఉన్న ఉపాధ్యాయులను సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని నాణ్యమైన భోజనాన్ని అందించాలని ప్రధానోపాధ్యాయునికి సూచించారు. అలాగే వర్షకాలం కనుక పరిశుభ్రతను పాటించి త్రాగు నీరు ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించలని డైనింగ్ హాల్ లోకి వెళ్లి విద్యార్థుల కొరకు వండిన వంటల నాణ్యతను పరిశీలించారు. అనంతరం పక్కనే ఉన్న నల్లవాగు ప్రాజెక్టు వద్దకు వెళ్లి గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నల్ల వాగు ప్రాజెక్ట్ లోనికి ఏమైనా నీరు వచ్చి చేరిందా అని గమనించి నీటిమట్టాన్ని. కట్ట నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రమేష్ చౌహాన్, యాదవ రెడ్డి మాజీ సర్పంచ్,జిత్తు రెడ్డి,రవి పాటిల్ మాజీ సర్పంచ్,బండారి సాయిల, జైరాజ్,వీర చారి, శ్యామ్ ముదిరాజ్ యూత్ కాంగ్రెస్ నాయకులు, సంగ్రామ్ నాయక్ పాల్గొన్నారు.



# ప్రమాదం అంచున కల్వర్టు

**సంగారెడ్డి మున్సిపాలిటీ జులై 24 ( సిరి న్యూస్)** సంగారెడ్డి పట్టణంలోని త్రినేత్ర కాంప్లెక్స్ పక్కన గల రహదారిపై కల్వర్టు కురుస్తున్న వర్షాలను కారణంగా ప్రమాదకరంగా మారింది. పట్టణంలోని 37 వ వార్డు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ పక్కనే ఉన్న రాజంపేటకు వెళ్లే కల్వర్టుపై ప్రమాదకరంగా ఇనుప చువ్వలు తేలినప్పటికీ ఇప్పటివరకు అధికారులు పట్టించుకోవడం లేదు. ఎప్పుడు జనసంచారం తిరుగుతూ ద్విచక్ర వాహనాలు, వాహనాదారులు ఎప్పుడు ఎవరికి ఎలాంటి ఇబ్బంది వస్తుందోనని భయపడుతున్నారు. ఇప్పటికే ఓవైపు వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. వెంటనే మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని ప్రమాదకరంగా ఉన్న చువ్వలపై మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. సంగారెడ్డి లోని పలు వార్డులలో వర్షానికి రోడ్లన్నీ గుంతలు గా ఏర్పడి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది.

# గతుకుల రోడ్లతో ప్రయాణికుల ఇక్కట్లు

- వర్షం పడితే గుంతల నిండా నీళ్ళే

**ఝరాసంగం జూలై 24 (సిరి న్యూస్):** ఎక్కడ చూసినా గతుకుల రోడ్లే ప్రయాణికులను ఎవరిని కదిపినా గుంతల రోడ్ల బాధలే ఎవరికి చెప్పినా పట్టింపు లేదాయే సమస్యను ఎప్పుడు పరిష్కరిస్తారో నని వేచి చూడడమే తప్పా చేసేది ఏమిలేదన్నట్టుగా ఉంది ఝరాసంగం టు జీర్లపల్లి వయా పెద్దచెల్మడా రోడ్డు పరిసితి. ఎప్పుడో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేసిన బీటీ రోడ్డు నేటి వరకు మరమ్మత్తులు చేసింది లేదు. దీంతో అడుగడుగునా గుంతలు పడి రోడ్డు మొత్తం ఛిద్రమైంది. ఈ దారి గుండా కంకోల్,సంగారెడ్డి వెళ్ళే వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన కేతకీ సంగమేశ్వర ఆలయానికి శ్రావణ మాసంలో హైదరబాద్,సంగారెడ్డి,సదాశివపేట్ లతో పాటు పరిసర గ్రామాల నుండి నిత్యం భక్తులు వస్తుంటారు. ఈ రోడ్డుపై వాహనాలు నడపడమంటే నరకమే అని ప్రయాణికులు వాపోతున్నారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో రోడ్డుపై ఉన్న గుంతలు చెరువులను తలపిస్తున్నాయి.గుంతలలో నీరు నిలువడంతో ప్రయాణికులకు ప్రమాదం ఏర్పడే పరిస్థితి నెలకొన్నది. అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి మరమ్మత్తులు చేయించాలని ప్రయాణికులు,వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.






# విరబూసిన బ్రహ్మ కమలం

**పటాన్ చెరు, జూలై 27, (సిరి న్యూస్):** పట్టణ పరిధిలో ని నవ్య థి గ్రాండ్ కాలనీ లో నిన్న రాత్రి బ్రహ్మ కమలం పూలు విరబూసాయి. ఒకే మొక్కకు రెండు పూలు ఒకేసారి రావడం తో ఇంటి యజమానులు సంబరం లో మునిగి పోయారు. కాలనీ కి చెందిన ఎస్. మహాలక్ష్మి ఇంట్లో ఇది చోటు చేసుకుంది. కాలనీ వాసులు శ్రావణ మాసం సందర్భంగా ఆ మొక్కను దర్శించుకుని తమ భక్తి చాటుకున్నారు

# గజానికి వెయ్యి ఇంటి నంబర్‌కు రూ.లక్ష!




**ఇంద్రేశం పంచాయతీ చిన్నబాస్ అవినీతి లీలలు**

- లబోదిబోమంటున్న భవన నిర్మాణ వ్యాపారులు
- అనుమతుల పేరుతో పీల్చిపిప్పి చేస్తున్న వైనం
- గెజిట్ పేరుతో లక్షల్లో దండుకుంటున్న అధికారి ?
- విచారణకు వచ్చే అధికారులను మచ్చిక చేసుకోవడంలో దిట్ట
- తనిఖీల పేరుతో భారీ ఎత్తున వసూళ్ళు
- చిన్నబాస్ ఆగడాలకు అంతే లేదంటున్న బిల్డర్లు
- సిరి కథనాలపై హర్షం వ్యక్తం చేస్తున్న బాధితులు



(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్) పటాన్ చేరు మండలం ఇంద్రేశం గ్రామపంచాయతీ అక్రమాలకు అడ్డాగా మారింది..పరిధిని దాటి అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణానికి నిలయంగ మారిపోయింది, పైసా కొట్టు అనుమతి పట్టు అని సామెత ఇక్కడ అక్షరాల నిజమవుతుంది. గ్రామపంచాయతీ పరిధిలో కేవలం జీ ప్లస్ టూ అనుమతులు ఉండగా భారీగా బహులాంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. ఇంద్రేశం గ్రామం హైదరాబాదు కు కూతవేటు దూరం, పటాన్ చెరు పట్టణానికి, రింగ్ రోడ్డు కనెక్టివిటీ కూడ సమీపంలో ఉండడంతో వివిధ రకాల ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు ఇక్కడ నివాసానికి యోగ్యమని ఆసక్తి చూపడంతో భారీగా కాలనీలు వెలిశాయి, పలు లే అవుట్ లలో రియల్ వ్యాపారస్తులు గ్రామ పంచాయతీ పరిధిలో జీ ప్లస్ టూ అనుమతులు తీసుకొని ఐదారు అంతస్తుల బహుళ నిర్మాణాలు చేపట్టి వారి వ్యాపారాలను మూడు



పూవులు ఆరు కాయలుగా మలుచుకుంటున్నారు. ఈ నిర్మాణాలను నియంత్రించాల్సిన పంచాయతీ చిన్నబాస్ జీ ప్లస్ టూ అనుమతులు ఇస్తూ బహుళ అక్రమ అంతస్తుల నిర్మాణాలకు గజానికి వేయి, ఇంటి నెంబర్ కు లక్ష నిబంధనలు పెడుతూ అందిన కాడికి దోచుకుంటున్నారని బిల్డర్లు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు, ఇటీవల సిరి దినపత్రికలో వచ్చిన కథనాలకు స్పందించి జిల్లా అదనపు పంచాయతీ రాజ్ అధికారి (డిఎల్పిఓ) గ్రామపంచాయతీ రికార్డు కట్టలు అందజేయడంలో చిన్నబాస్ ఆరితేరారనే ఆరోపణలు ఉన్నాయి. పంచాయతీ పరిధిలో ఒక్కొక్క రియల్ వ్యాపారస్తుడు పదుల సంఖ్యలో భవనాలు నిర్మించినా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కొత్తగా నిర్మాణ రంగంలో అడుగుపెట్టిన బిల్డర్లను భయభ్రాంతులకు గురిచేసి చిన్నబాస్ అందిన కాడికి దోచుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### రూ. లక్షల్లో వసూలు ?

ఆయా గ్రామాల్లో నిర్మాణ అనుమతులకు లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. 300 గజాల భవనానికి రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షలు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. 500 గజాల నుంచి వెయ్యి గజాల అపార్ట్‌మెంట్ల అనుమతులకు రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షలు వసూలు చేస్తున్నారని బిల్డర్లే పేర్కొంటున్నారు. ఆపై అక్రమ అంతస్తులు వేసేందుకు అంతస్తుకు ఒక రేటును నిర్ణయించారని, ఒక్కో అక్రమ అంతస్తుకు రూ. 5 లక్షల నుంచి 10 లక్షలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణ ఇళ్ల నిర్మాణానికి రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై జిల్లా అధికారులు విచారణ చేసినప్పుడు మాత్రం పంచాయతీ సిబ్బంది అక్కడక్కడ కూల్చివేతలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారు.

### గెజిట్ పేరుతో భారీ వసూళ్లు ?

ఇంద్రేశం గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా మారుస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం పంచాయతీగా కొనసాగుతున్నందున గెజిట్ వచ్చేలోగా సదరు పంచాయతీ చిన్నబాస్ ఆదరాబాదరాగా భారీ వసూళ్ళకు పాల్పడుతున్నట్లు సమాచారం. అక్రమ నిర్మాణాలు చేపడుతున్న బిల్డర్లకు పాత తేదీలలో అనుమతులు జారీ చేస్తూ వారినుండి లక్షల్లో వసూళ్ళకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయా నిర్మాణాల అనుమతులపై పాత తేదీలతో గతంలో పనిచేసి వెళ్లిన సెక్రెటరీలతో సైతం సంతకాలు చేయిస్తున్నట్లు సమాచారం. పాత అనుమతులకు ప్రస్తుత సిబ్బంది రెన్యువల్ చేస్తూ చేతికి ఎక్కడా మట్టి అంటకుండా జాగ్రత్తపడుతున్నారు.





# ఫుట్ పాత్ ఆక్రమణ





- యథేచ్ఛగా రహదారి పక్కనే వ్యాపారాలు
- పాదాచారులకు తప్పని ఇక్కట్లు
- పానీపూరి బండ్లు, హోటళ్లు ఏర్పాటు
- గుమ్మడిదల నుండి అన్నారం వరకు అదే తంతు..
- మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు తీసుకునేనా?

**(సిరి న్యూస్, గుమ్మడిదల):** ప్రధాన రహదారి వెంబడి నడిచే పాదాచారులకు ప్రమాదాలకు గురి కావద్దనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఫుట్ పాత్ వినియోగంలో లేకుండా పోతుంది. జాతీయ రహదారి 765 డి ప్రక్కన పురపాలక సంఘం గుమ్మడిదల నుండి అన్నారం వరకు రోడ్డుకు రెండు వైపులా పాదచారులు నడవడానికి ఏర్పాటు చేసిన ఫుట్ పాత్ వినియోగంలో లేకుండా పోయింది. గుమ్మడిదల, బొంతపల్లి, దొమడుగు, అన్నారం గ్రామాలలో దుకాణాల ముందు వారికి నచ్చిన సామాన్లను వేసుకొని ప్రయాణికులు, గ్రామస్తులు నడవడానికి వీలు లేకుండా చేశారు. గ్రామాలు దాటిన తరువాత ఉన్న ఫుట్ పాత్ చెట్లతో పాటు చెత్తాచెదారాలతో నిండిపోతున్నాయి. దీనితో పాదాచారులు ఫుట్ పాత్ పైన నడవడానికి వీలు లేకుండా పోవడంతో రహదారి వెంబడి నడవడం మూలాన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

### బొంతపల్లి పారిశ్రామికవాడలో...

బొంతపల్లి పారిశ్రామికవాడ నిత్యం జనంతో కిటకిటలాడుతుంది. రోడ్డుపై నడిచిపోవడం మూలాన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఫుట్ పాత్ ను దుకాణదారులు పూర్తిగా ఆక్రమించుకోవడం






మూలాన నడుచుకుంటూ పోవడానికి వీలు లేకుండా పోయింది. బొంతపల్లి నుండి దోమడుగు వరకు ఉన్న ఫుట్ పాత్ పై పానీపూరి బండ్లను, హోటలను, పంచర్ దుకాణాలను, బైక్ మెకానిక్ షాపులు, స్క్రాప్ దుకాణదారులు, మటన్ షాపుల యజమానులు మేకల గోదాముగా మార్చారు అదే కాకుండా దుకాణదారులు, సామాన్లతో నింపివేశారు. దీనితో నడవడానికి వీలు లేకుండా పోయింది.

### పురపాలక సంఘం చర్యలు తీసుకునేనా?

గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని రహదారికి పక్కన ఉన్న ఫుట్ పాత్ వినియోగంలోకి తీసుకురావాలని పాదాచారులు పురపాలక సంఘం అధికారులను కోరుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఆక్రమించిన దుకాణా దారులపై చర్యలు తీసుకొని ఫుట్ పాత్ వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.





### ఫుట్ పాట్ ఏర్పాటు చేసిన విషయం వర్తక సంఘం సభ్యులకు తెలియదా?

ఫుట్ పాత్ ఎందుకోసం ఏర్పాటు చేశారని, ఎవరికోసం ఏర్పాటు జరిగిందన్న విషయాన్ని దుకాణా దారులు మరిచిపోయి వారి వస్తువులను ఫుట్ పాత్ పై పెట్టి ఆక్రమించుకోవడం జరిగింది. దీంతో వినియోగదారులు ఆ ప్రాంతంలో నడవడానికి వీలు లేకుండా పోయింది. ఈ విషయంలో వర్తక సంఘాలు చొరవ తీసుకొని ఫుట్ పాత్ పై ఎలాంటి వస్తువులు పెట్టకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలి



- కాపీ జగకుండా ప్రత్యేక చర్యలు
- జీపీఓ, లైసెన్స్డ్ సర్వేయర్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్
- పోలీసుల బందోబస్తు నడుమ ఎగ్జామ్స్ నిర్వహణ

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 27 (సిరి న్యూస్):** గ్రామ పాలన అధికారులు (జీపీఓ), లైసెన్స్డ్ సర్వేయర్ల నియామకం కోసం సంగారెడ్డి జిల్లా కేంద్ర లోని ప్రభుత్వ తారా డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ పి ప్రావీణ్య పరిశీలించారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు. 77 మంది అభ్యర్థులకు గాను, 62 మంది హాజరయ్యారని, 15 మంది గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. లైసెన్స్డ్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన థియరీ పరీక్షకు 160 మంది అభ్యర్థులకు గాను 129 మంది హాజరయ్యారని, 31 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు. లైసెన్సెడ్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే పరీక్షను కూడా కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తు తో పాటు ఎలాంటి కాపీ జరుగకుండా పరీక్ష ను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్ఓ పద్మజరాణి, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, సహాయ సంచాలకులు సర్వే ల్యాండ్ రికార్డు అధికారి ఐనేష్ , ఆర్డీవో రవీందర్ రెడ్డి, పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్, అధికారులు పాల్గొన్నారు.

5 | సిరి | www.siridaily.com | సోమవారం | జులై-28-2025

# మా ఊరు ఎవరికి?

- ఎవరికి దక్కుతోందోనని సర్వత్ర ఉత్కంఠ
- ఫోన్లోలో నాయకులు, ప్రజలు ఆరా
- ఆశావహుల ఎదురుచూపులు

## అందరి దృష్టి పంచాయతీ రిజర్వేషన్లపైనే




**నారాయణఖేడ్ జులై 27 (సిరి న్యూస్):** సార్ మా ఊరు ఎవరికి, ఏ రిజర్వేషన్ వచ్చింది. ఇంకా కాలేదా? ఎవరికి వచ్చే అవకాశం ఉంది? అంటూ రాజకీయ నాయకులు మండలాల్లోని ఎంపీడీవో పిఓపి ఆర్ డి స్థాయి అధికారులకు ఫోన్ చేస్తూ రిజర్వేషన్లు తెలుసుకోనే ఆత్రుతను వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు కూడా తమ గ్రామంలోని నాయకులకు ఫోన్ చేస్తూ వివరాలు తెలుసుకుంటున్నారు. రేపో మాపో రిజర్వేషన్లు ఖరారు కానున్న నేపథ్యంలో అటు ఆశావాలు ఇటు సాధారణ జనం సైతం ఉత్సవాన్ని కనబరుస్తున్నారు. హైదరాబాద్ బొల్లారం, ఇస్నాపూర్, పటాన్చెరువు ఇతరాత్ర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు వారి గ్రామాల్లోని కుటుంబీకులకు రాజకీయ నాయకులు మిత్రులకు ఫోన్ చేసి మన ఊరు సర్పంచి ఎవరికి వచ్చింది? ఎవరికి వస్తోంది. అంటూ ఆరా తీస్తున్నారు మరోవైపు ఆశావాహుల్లో మాత్రం టెన్షన్ నెలకొంది రిజర్వేషన్ తమకు వ్యతిరేకంగా వస్తే రాజకీయ భవిష్యత్తు ఏమవుతుందోననే భయం చాలామందిని వెంటాడుతోంది. తమ గ్రామం పాలన కేటగిరీకి రిజర్వ్ అయిందని పుకార్లు చాలా గ్రామాల్లో షికారులు చేస్తున్నాయి. కొందరు నాయకులు ఏ రిజర్వేషన్ వస్తే ఆ రిజర్వేషన్ కు అనుకూలమైన సమర్థులైన అభ్యర్థులను వెతికే పనిలో ఉన్నారు. రిజర్వేషన్లు అనుకూలించకపోయిన తమ చెప్పు చేతల్లో ఉండే అభ్యర్థులను నిలబెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామంలో మంచి పేరు కులం వర్గం డబ్బు హోదా ఉన్న అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో నిమగ్నమయ్యారు. మరికొందరు ఆశావాహులు పోటీ చేస్తాను మీ మద్దతు కావాలని కోరుతున్నారు. ఓ సి అయితే మీరు బిసి అయితే మాకు మద్దతు ఇవ్వండి అంటూ ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. ఒకే పార్టీలో ఇద్దరు ఆశావాహులు ఉంటే ఒకరు ఎంపీటీసీ మరొకరు సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు పరస్పర అంగీకారాలకు వస్తున్నారు. కొన్ని గ్రామాల్లో నైతే ఇప్పటికే మీరు రెండు మూడు సార్లు పోటీ చేశారు. ఈ ఒక్కసారి మాకు అవకాశం ఇవ్వండి అని అదే పార్టీలో వ్యతిరేకత ఎదురవుతుంది. ఇంకా కొన్ని గ్రామాల్లో ఒకే పార్టీలో రెండు గ్రూపులుగా ఏర్పడి మా వర్గానికి ఈసారి టికెట్ ఇవ్వాలి లేకపోతే మేము వ్యతిరేకిస్తామని కరాకండిగా చెబుతున్నారు. కొంతమంది ఆశావాహులు ఇప్పటికే రాజకీయ నాయకుల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు మాకే టికెట్ ఇవ్వాలని. ఏది ఏమైనా ఈసారి నాయకులకు ఈ టికెట్ల పంచాయతీ కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అన్న చందంగా తయ్యారవుతోందేమోనని తలలు పట్టుకుంటున్నారు. రిజర్వేషన్లు టికెట్ల పంచాయితీ నాయకులకు తలకు మించిన భారంగా మారనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# 10కె రన్

- మంచి ఆరోగ్యానికి వాకింగ్ తప్పనిసరి
- రన్నింగ్, యోగా, స్విమ్మింగ్ దినచర్యలో భాగం కావాలి
- ఆరోగ్యమే మహాభాగ్యం
- మనిషి ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు
- రంగనాయక సాగర్ పై థర్డ్ ఎడిషన్ మారథాన్
- పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది

**సిద్దిపేట రూరల్, జూలై 27 (సిరి న్యూస్) :** సిద్దిపేట మారథాన్ మూడవ ఎడిషన్ లో భాగంగా రంగనాయక సాగర్ ప్రాజెక్టుపై రన్నింగ్ నిర్వహించారు. సిద్దిపేట రన్నర్ అసోసియేషన్, పోలీస్ డిపార్ట్మెంట్, సంయుక్తంగా నిర్వహించిన రన్నింగ్ లో పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్ కుటుంబ సభ్యులతో యుక్తంగా, కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో యుక్తంగా 10 కె రన్ పూర్తిచేసి సిద్దిపేట రన్నర్స్ వారి కుటుంబ సభ్యులకు స్ఫూర్తి నిచ్చారు. ఆరోగ్య పరిరక్షణ గురించి ప్రతి ఒక్కరూ వాకింగ్, రన్నింగ్, యోగ, స్విమ్మింగ్,చేసి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని, మనిషి ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు.

# పకడ్బందీగా పరీక్షల నిర్వహణ

- ప్రశాంతంగా లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్షలు
- పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట ప్రతినిధి, జూలై 27 (సిరి న్యూస్) :** పకడ్బందీగా, ప్రశాంతంగా లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ హేమావతి తెలిపారు. లైసెన్స్డ్ సర్వేయర్ల కోసం ఎంపిక చేసిన వారికి రెండు నెలల శిక్షణ అనంతరం ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్వేయర్లుగా నిర్వహించిన పరీక్షా సెంటర్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి, పరీక్ష నిర్వహణ తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లైసెన్సెడ్ సర్వేయర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని, పరీక్షల నిర్వహణ తీరు, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించామన్నారు.





# శ్రావణ మాసం పోచమ్మ బోనాల సందడి

**గుమ్మడిదల, జూలై 27 (సిరి న్యూస్) :** గ్రామాలలో శ్రావణ మాసం సందర్భంగా పోచమ్మ బోనాల పండుగను నిర్వహించారు. గుమ్మడిదల మండలంలో కొన్ని గ్రామాలలో ఆషాడమాసంలో బోనాల పండుగలను నిర్వహించగా మండలంలోని అన్నారం, దొమడుగు, అనంతారం గ్రామాలలో శ్రావణమాసంలో బోనాల పండుగను నిర్వహించారు. ఉదయం నుండి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది. అమ్మవారికి ఇంటి నుండి బోనాలను తీసుకు వచ్చి ఆలయం చుట్టూ తిరిగి ముక్కులను సమర్పించారు. పోతరాజుల విన్యాసాలు పలువురుని ఆకట్టుకున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న సందర్భంగా స్థానిక నాయకుల కోలాహలం పండుగలో కనిపిస్తుంది.



# గుమ్మడిదలలో మన్‌కీ బాత్

**గుమ్మడిదల రూరల్, జులై 27( సిరి న్యూస్) :** బిజెపి ఆధ్వర్యంలో భారతదేశ ప్రధాని మోడీ మన్ కీ-బాత్ ప్రత్యక్ష ప్రసారం మండల పార్టీ నాయకులు ఆదివారం వీక్షించారు. జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆదేశాల మేరకు గుమ్మడిదల మండల అధ్యక్షులు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో భారత్ దేశ ప్రధాని మోడీ ప్రత్యక్ష ప్రసారం మన్ కీ బాత్ 124వ భాగం ప్రత్యక్ష ప్రసారాన్ని మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ సీనియర్ నాయకులతో కలిసి వీక్షించారు ఈ కార్యక్రమానికి బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్స్ మెంబర్ సహదేవ్ పలుగు గోవర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పోర్చుగారి రవీందర్ రెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సామల అంజిరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు చింతల యాదగిరి ముదిరాజ్ మాజీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ గౌడ్ భూత్ అధ్యక్షులు కానుకుంట ముత్యాల గౌడ్ మురళి చారి గంగా గౌడ్ మురళి యాదవ్ తదిరులు పాల్గొన్నారు.




# బ్యాడ్మింటన్ కోర్టును ప్రారంభించిన యువ నాయకులు రుశ్వంత్ రెడ్డి

**అమీన్ పూర్ జులై 27 (సిరి న్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పిఎన్ఆర్ కాలనీలో నూతనంగ ఏర్పాటు చేసిన హై లైన్ బ్యాడ్మింటన్ అకాడమీ కోర్టును ప్రారంభించిన యువ నాయకులు తుమ్మల రుశ్వంత్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికి, ఏకాగ్రతకి, మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడుతాయని యువత విద్యాతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, రోజువారి దినచర్యలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో క్రీడలకు సంబంధించిన అకాడమీలు ఏర్పాటు కావడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తలారి రాములు, తదితరులు పాల్గొన్నారు.



# నారింజ వాగులో పడి వృద్ధుడు మృతి



**ఝరాసంగం, జులై 27 (సిరి న్యూస్) :** తన ఇంటి నుండి వెళ్లి అదృశ్యమైన ఓ వృద్ధుడు నారింజ వాగులో పడి శవమై తేలిన సంఘటన ఝరాసంగం పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచ్నూర్ శివారులో ఆదివారం చోటుచేసుకుంది. ఝరాసంగం ఎస్.ఐ 2 నారయణ కథనం ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఝరా సంగం మండలంలోని పొట్టుపల్లి గ్రామానికి చెందిన ముంగి రాములు(75) ఈనెల 23న ఇంటి నుండి వెళ్లి కనిపించకుండా పోయాడు.ఈ విషయమై ఆయన కుమారుడు ముంగి నర్సింలు జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఆ స్టేషన్ ఎస్.ఐ కాశీనాథ్ మిస్సింగ్ కేసు నమోదు చేశారు.అయితే ఆదివారం మాచ్నూరు శివారులోని నారింజ పరివాహక ప్రాంతంలో శవం కనిపించడంతో అది గమనించిన స్థానిక రైతులు ఝరాసంగం పోలీస్ స్టేషన్కు సమాచారం అందించారు.అయితే జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు ఆధారంగా మృత్యుడి కుమారుడు ముంగి నరసింహులకు సమాచారం చేరవేగా ఆయన అక్కడికి వచ్చి తన తండ్రి శవాన్ని గుర్తుపట్టారు.అనంతరం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి శవాన్ని తరలించి పోస్టుమార్టం నిర్వహించారు.తదుపరి శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్. ఐ క్రాంతి కుమార్ పాటిల్ పేర్కొన్నారు.



# రైల్వే ఓవర్ బ్రిడ్జి స్థలాన్ని పరిశీలించిన ఎంపీ

**చేగుంట జూలై 27 (సిరిన్యూస్) :** చేగుంట పట్టణ కేంద్రంలో చేగుంట నుండి మెదక్ వెళ్లే రహదారిలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణనికి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి వస్తున్నందున, శంకుస్థాపన,స్థలాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి 45 కోట్ల రూపాయల నిర్మాణానికి కేంద్రం నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే, ఆగస్టు 2న రైల్వే మంత్రి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో, రైల్వే గేటు వద్ద గల స్థలాన్ని, రైల్వే అధికారులు, ఆర్, అండ్,బి, ఈ ఈ లను, పార్టీ కార్యకర్తలతో కలిసి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బ్రిడ్జికి సంబంధించిన మ్యాపును పరిశీలించినారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభమైన తర్వాత, పనులు త్వరగా చేయాలని, త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు, కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని,పోలీస్ అధికారులకు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు సిపిఎం సాంబశివుడు, ఎఈ నథానియలు ఆర్ అండ్ బి ఈ ఇ సర్దార్ సింగ్,ఎ ఇ విజయ్ సారథి, మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి, రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యుడు కరణం గణేష్ రవికుమార్,మాజీ అధ్యక్షుడు చింతల భూపాల్,దుబ్బాక నియోజకవర్గ కో కన్వీనర్ గోవింద్,మాజీ సర్పంచులు బాలచందర్,నాగభూషణం, ప్రవళిక బిక్షపతి,మాజీ యంపి.పి పాండు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది సుజాత,మండల మహిళ మోర్చ అధ్యక్షురాలు లావణ్య,టౌన్ ప్రెసిడెంట్ సాయి, జనరల్ సెక్రెటరీ సంతోష్ రెడ్డి, జడ్పిటిసి కన్వీనర్ బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి హాజరైన సునీత రెడ్డి



**కౌడిపల్లి జులై 27 (సిరి న్యూస్) :** మండలపరిధిలో రైలాపూర్ లో నర్సింగ రావు గార్డెన్స్ లో ఆదివారం ముత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన అంకం లక్ష్మి నర్సిములు కుమారుని శ్రీశైలం వివాహానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సార రామా గౌడ్, శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ పంబళ్ల భిక్షపతి, కిషోర్ గౌడ్ పాక్స్ డైరెక్టర్ మల్లేశం మాజీ సర్పంచ్ సంజీవ్ లు రామాంజనేయులు, సారా ప్రతాప్ గౌడ్, రవిసాగర్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# పొలంపల్లి గ్రామంలో తాగునీటి సమస్య

- రెండు నెలలైనా అందని భగీరథ నీళ్లు
- అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోని వైనం
- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఫోన్ చేస్తే త్వరలోనే సమస్య పరిష్కరిస్తానని హామీ



**చేగుంట జూలై 27 (సిరి న్యూస్) :** చేగుంట మండల పరిధిలోని పొలంపల్లి గ్రామపంచాయతీ లో మిషన్ భగీరథ త్రాగునీటి సమస్య జటిలంగా మారింది, త్రాగునీటి కోసం ప్రజలు పుట్టాడు కష్టాలు పడుతున్నారు, గత రెండు నెలలుగా నీటి సమస్య తీవ్రం కావడంతో ప్రజలు పడుతున్న తిప్పలు,వర్ణణాతితం, పొలంపల్లి గ్రామస్తులు అధికారుల,దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదు, అధికారులకు చెప్పినప్పుడే అంటి ముట్టినట్లు సరపర చేస్తున్నారు, గ్రామంలో ఒకే ఒక సింగిల్ ఫేస్ మోటర్ పంపు ఉండడంతో, ప్రజలు నీటి గురించి ఇబ్బందులకు గురి అవుతున్నారు, గత ప్రభుత్వం గ్రామంలో జల శక్తి కింద బోర్లు వేయడం జరిగింది, ఇప్పుడు కొందరు గ్రామస్తులు బోర్లు వేసిన స్థలంలో మా సొంత పట్టా భూమి ఉందని , అక్కడికి ప్రజలు రాకుండా, ప్రభుత్వం వేసిన బోర్లలో వారు సింగిల్ ఫేస్ మోటర్ దించుకొని, ప్రజలను బోరు వద్దకు రాకుండా, గొడవలు చేస్తూ బెదిరించడం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు, ఇప్పటికైనా అధికారులు,నాయకులు స్పందించి, ప్రభుత్వం వేసిన బోర్లను, గుర్తించి ప్రజల సమస్యను తీర్చాలని గ్రామస్తులు కోరారు. నీటి సమస్యపై పొలంపల్లి, గ్రామస్తులు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి ఫోన్ చేయగా, త్వరలో అధికారులతో మాట్లాడి, నీటి సమస్య తీరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# ఆర్థిక సహాయం అందజేత




**చేగుంట జూలై 27 (సిరి న్యూస్) :** చేగుంట మండల పట్టణనికి చెందిన రెడ్డిసింగ్ భార్య మున్నీబాయ్, మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి వారికీ తన వంతు సహాయంగా ,4000/-రూపాయల ఆర్థిక సాయం అందచేశారు.ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ పట్టణం లో ఉన్న ప్రజలకు, యువకులకు, ఎవరికీ,ఏ ఆపద, వచ్చిన, తనను కలవాలి అని తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని అన్నారు.

# నిజాయితీ చాటుకున్న బస్సు కండక్టర్



**టేక్మాల్ జులై 27 (సిరి న్యూస్) :** టేక్మాల్. విధి నిర్వహణలో టిజి ఆర్టీసీ బస్సు కండక్టర్ ముదిగొండ రవి, నిజాయితీ చాటారు. టీజీ ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన ప్రయాణికురాలు పర్స్ మర్చిపోగా. ఆమె వివరాలు తెలుసుకొని అందజేసిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది, సంగారెడ్డి డిపోకు చెందిన టీజీ ఆర్టీసీ బస్సు నారాయణఖేడ్ నుండి లింగంపల్లి వైపు వస్తుండగా శంకరంపేట్ బస్టాండ్ లో బోడ్మట్ పల్లి వెళ్లేందుకు ప్రయాణికురాలు బస్సు ఎక్కారు. తన స్టేజ్ రావడంతో పర్సు బస్సులో మర్చిపోయారు. ఈ పర్స్ గమనించిన బస్సు కండక్టర్ ముదిగొండ రవి దాన్ని తెరిచి చూశారు. అందులో వెండి ఉంగరం, 2050 నగదు ఉండడంతో వివరాల కోసం పర్సులో వెతకగా ప్రయాణికురాలు కొడుకు సర్దార్ ఫోన్ నెంబర్ ఉండడంతో వారికి సమాచారం అందించారు. మళ్లీ రిటర్న్ వెళ్లే ప్రయాణంలో బొడ్మట్ పల్లి స్టేజ్ వద్ద కు ప్రయాణికురాలు, ఆమె కొడుకు రావడంతో పర్సును వారికి అందజేశారు. నిజాయితీ చాటుకున్న కండక్టర్ ను బాధితులు, ప్రయాణికులు, ఆర్టీసీ అధికారులు అభినందించారు.

# మంజీర నదిలో యువకుడు గల్లంతు



**పాపన్నపేట జూలై 28 (సిరి న్యూస్) :** పాపన్నపేట మండలం రామతీర్థం గ్రామ పరిధిలోని మంజీర నది బ్రిడ్జి వద్ద ఆదివారం స్నానానికి వెళ్లి షహబాజ్ (26) అనే యువకుడు ప్రమాదవశాత్తు నీట మునిగి గల్లంతయ్యాడు. బాచారం గ్రామానికి చెందినవాడుగా గుర్తించారు. సెలవు రోజు కావడంతో షహబాజ్ తన స్నేహితులతో కలిసి మంజీర నదికి వెళ్లారు. నదిలో స్నానం చేస్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. సమాచారం అందిన వెంటనే, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. షహబాజ్ ఆచూకీ కోసం విస్తృతంగా గాలిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# నల్లపోచమ్మ సల్లంగా చూడమ్మ



- శ్రావణమాసం భక్తుల సందడి
- అమ్మవారికి ఒడిబియ్యం బోనం సమర్పణ
- కోరికలు తీరాలంటూ ముడుపులు
- ఏర్పాట్లను గావించిన ఈవో రంగా రావు

**కౌడిపల్లి జులై 27 ( సిరి న్యూస్):** మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి శ్రావణమాసం ఆదివారం పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివ శక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిళ భక్తులు ముడుపులు కట్టారు. భక్తులు కోరిక మేరకు తలనీలాలు సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు , ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు, గ్రామ పెద్దలు, సకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో ,జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రొటోకాల్ నిబంధన ఉల్లంఘించాల్సిన అవసరం లేదు

- కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం గౌడ్

**కొల్చారం జులై 27 (సిరి న్యూస్) :** ప్రోటోకాల్ ఉల్లంఘించిన అవసరం తమకు లేదని ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని అధ్యక్షులు మల్లేశం గౌడ్ వివిధ గ్రామాల నాయకులు అన్నా రు భారతీయ రాష్ట్ర సమితి నాయకులను విమర్శించారు శుక్రవారం నాడు జరిగిన కొల్చారం మండలంలో ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి పర్యటన ఇక్కడ కూడా ఉల్లంఘన జరగలేదని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తన సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఆవుల రాజిరెడ్డి తెలంగాణ రాష్ట్ర సమితి 10 సంవత్సరాలలో చేయని అభివృద్ధి పనులు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలతోపాటు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని లేనిపోని ఆరోపణలు చేసిన టిఆర్ఎస్ నాయకులు జాగ్రత్తగా మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ తమ నియోజకవర్గ నాయకులు చేసేది చెపుతారని . చెప్పింది చేస్తారని అనవసరంగా లేనిపోని ఆరోపణలు చేయవద్దని హెచ్చరించారు ఆదివారం నాడు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు వచ్చిన తర్వాత కూడా గెలిచిన ఓడిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మేలు చేసేందుకే ముందుకు పోతుందని ఈ విషయం అందరికీ తెలుసు అని రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ వస్తుందని అక్కస్సుతో లేనిపోని పనికిమాలిన ఆరోపణలు చేస్తున్నారని మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ సీనియర్ నాయకులు గజినీ వెంకట్ గౌడ్ మనే శ్రీనివాస్ నాయకులు అన్నారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ప్రజలకి అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ఎల్ఓసి చెక్కులను అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి దేనిని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి నాగేశ్వరరావు తుక్కాపూర్ శ్రీశైలం ఘనాపూర్ మధుసూదన్ రెడ్డి నాగరాజు సంగమేశ్వర్ రాంపూర్ రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కరాటే శిక్షకులకు బెల్టులు సర్టిఫికెట్ల ప్రదానం



**మనోహరాబాద్, జూలై 27 (సిరి న్యూస్) :** కరాటే శిక్షణను పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రేడుల ప్రకారం వివిధ రకాల బెల్టులు, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఆదివారం మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో సన్ షైన్ షోటో ఖాన్ స్పోర్టు కరాటే ఆర్గనైజేషన్ గ్రాండ్ మాస్టర్ కరాటే మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కరాటే పోటీలు నిర్వహించారు. దాదాపు 200 మందికిపైగా విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. గత కొన్ని నెలల నుండి కరాటే శిక్షణ పూర్తి చేసుకున్న 120 మంది విద్యార్థులకు గ్రేడుల ఆధారంగా బ్రౌన్, ఆరెంజ్, ఎల్లో, బ్లూ, పర్పుల్, గ్రీన్ తదితర బెల్టులతో పాటు సర్టిఫికెట్లను స్థానిక నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్, పురం రవికుమార్ ముదిరాజ్, లబ్ధి పీర్ల శ్రీనివాస్ గౌడ్, నత్తి బాలరాజ్, గుజ్జుల స్వామిల చేతుల మీదుగా విద్యార్థులకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే ఆత్మరక్షణతో పాటు దేహదారుఢ్యం, ఆరోగ్య సంరక్షణ తోడ్పాటునిస్తుందని వారు తెలిపారు. ఈ పోటీలలో మాస్టర్లు లక్ష్మణ్, నాగరాజు, శ్రావణ్, రాజు, నవీన్, మహేష్ తో పటు పలువురు పాల్గొన్నారు.

# వికలాంగుల సభ విజయవంతం చేయండి

- జిల్లా వికలాంగుల పోరాట సమితి కోశాధికారి బాలయ్య



**చేగుంట జూలై 27 (సిరి న్యూస్) :** చేగుంట పట్టణ కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద నిర్వహించిన వికలాంగుల సమావేశంలో, జిల్లా వికలాంగుల పోరాట సమితి కోశాధికారి బాలయ్య పాల్గున్నారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ, మెదక్ లోని బాలాజీ గార్డెన్ లో వికలాంగుల జిల్లా సన్నాహక సభ నిర్వహించడం జరుగుతుందని, దీనికి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వస్తున్నారు,ఈ సమావేశం జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో సభ నిర్వహించడం జరుగుతుంది అని, ఈ సమావేశనికి చేగుంట మండల పరిదిలో ఉన్న గ్రామాల్లోని వికలాంగులు, వితంతువులు, బీడీ కార్మికులు, సభకు విచ్చేసి, సభను విజయవంతం చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ నాయకులు, వివిధ గ్రామాల వికలాంగులు, తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

**శివంపేట్ జులై 27 (సిరి న్యూస్) :** శివంపేట మండలం సీతారాం గ్రామపంచాయతీ తండా వద్ద విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి చెందింది. మండలంలోని భీమ్లా తండాకు చెందిన కేతావత్ రమేశ్ కు చెందిన ఆవు విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ వద్ద మేత మే సేందుకు వెళ్లింది. విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి చెందింది. ఈ మేరకు వి ద్యుత్ శాఖ ఏఈ రమేశ్ ఫిర్యాదు చేశారు.





# ట్రాఫికర్!

## నరకం తలపిస్తున్న బీరంగూడ ట్రాఫిక్

- పగలంతా ఆటోల గోల, రాత్రి పడితే ప్రైవేట్ టూరిస్ట్ బస్సుల లీల
- మచ్చుకు కానరాని ట్రాఫిక్ నియంత్రణ అధికారులు

**అమీన్ పూర్ జులై 26 (సిరి న్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ కమాన్ వద్ద ట్రాఫిక్ సమస్య నరకాన్ని తలపిస్తుంది, చెప్పుకోవడానికి రింగ్ రోడ్డుకు కనెక్టివిటి అయ్యే 100 ఫీట్ల రోడ్డు, కానీ రోడ్డుకు ఇరువైపులా వందల సంఖ్యలో వాహనాలు నిలిపివేత, దానికి తోడు ఆటోల రద్దీ, మున్సిపల్ పరిధిలో సుమారు 170 కాలనీలు మరియు ఔటర్ రింగ్ రోడ్డుకు కనెక్టివిటీ, జిన్నారం, మాదారం, కొడకంచి సుల్తాన్పూర్ కిష్టారెడ్డిపేట్, పటేల్ గూడ వంటి పలు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో లక్షలాదిమంది ప్రయాణికులు రోజు ఈ రహదారి గుండానే ప్రయాణిస్తూ ఉంటారు, కాలనీలలో ఉండే ప్రజలు ఉద్యోగరీత్యా వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వెళ్లేప్పుడు వారి యొక్క సొంత బైకులను, కార్లను ఇక్కడే పార్క్ చేసి వెళ్తుండడంతో రోడ్డు ఇరుకుగ మారుతుంది, వీటికి తోడు రోడ్డుకిరువైపుల పదుల సంఖ్యలో ఆటోలు లైన్లలో అడ్డదిడ్డంగ పార్క్ చేసి ఇష్టారీతిన వ్యవహరిస్తూ ఉండడం అటువైపు వెళ్లే ప్రయాణికులకు నాన ఇబ్బందులకు గురవుతున్నారు, ఏదైన ప్రమాదం జరిగి అత్యవసరపడి అటు గ్రామాల నుండి కానీ కాలనీలలో నుండి గాని అంబులెన్స్ రావాలన్న గంటలకు కొద్ది సమయం పడుతూ ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఎన్నో ఉన్నాయి, రోడ్డుకి ఇరువైపులా నిలిపిన



వాహనాలకు ట్రాఫిక్ అధికారులు పలుసార్లు ఫోటోలు కొట్టి ఫైన్ వేసిన తీరు మార్చుకోని ప్రయాణికులు, ఇక సాయంత్రం అయితే చాలు, రోజంతా నర్రగూడెం పరిసర ప్రాంతాల్లో పార్క్ చేసుకొని సాయంత్రం వేళల్లో వివిధ రాష్ట్రాలకు పట్టణాలకు ప్రయాణికులను తీసుకెళ్లే ప్రైవేటు టూరిస్ట్ బస్సులు ఒకేసారి జాతీయ రహదారికి చేరుకోవడానికి వస్తుండడంతో ప్రతి రోజు సాయంత్రం కిలోమీటర్ పరిధి ట్రాఫిక్ జామవుతుంది, ట్రాఫిక్ మరియు పోలీసులు, సంబంధిత అధికారులు ఈ సమస్యపై దృష్టిసారించి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోని రోడ్డు రద్దు నుండి విముక్తి కలిగించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## పబ్లిక్ సర్వెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**సిద్దిపేట రూరల్, జూలై 27 (సిరి న్యూస్) :** పబ్లిక్ సర్వెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శిగా సాదుల నాగభూషణం, కోమండ్ల విక్రం రెడ్డి, కల్లేపల్లి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. పబ్లిక్ సర్వెంట్స్ భవన్ కు ఎంతో చరిత్ర ఉందని, తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ లేని విధంగా నాలుగు సంఘాలతో ఏకమైనటువంటి ఈ సంఘం అత్యద్భుతంగా పనిచేస్తూ, ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తూ, సేవా పరమైన కార్యక్రమాలు కూడా చేస్తూ, భవిష్యత్తులో ఇంకా మంచిగా పని చేసి, మాపై ఉంచిన బాధ్యతను నిర్వర్తిస్తామని వారు తెలిపారు.

## పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

- బీఆర్ఎస్ కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్



**సిద్దిపేట టౌన్, జూలై 27 (సిరి న్యూస్) :** అంగన్వాడి ఈడు పిల్లలను కచ్చితంగా అంగన్వాడీలో చేర్పించాలని ఐదవ వార్డు టిఆర్ఎస్ కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టులో భాగంగా వార్డ్ లోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ప్రీ స్కూల్ టైమ్ టేబుల్ ప్రకారం ఆట పాట, సృజనాత్మకత, చదువు వంటి కార్యక్రమాలు జరుగుతాయని, పిల్లలని అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని, అలాగే ప్రతి నెల ఈ కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి విశిష్టత గురించి తల్లులకు వివరించి, పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జ్యోతి, స్టాఫ్, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## 28న సంగారెడ్డికి మందకృష్ణ మాదిగ రాక



**జహీరాబాద్ జూలై. 27 (సిరిన్యూస్) :** ఉల్లాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అబ్రహం మాదిగ ఎమ్మెస్పీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు , రాయికోటి నరసింహులు వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు మాట్లాడుతూ... పెన్షన్ దారుల సంక్షేమం పట్ల అధికార పక్షానికి , ప్రతి పక్షానికి అవగింజంత చిత్తశుద్ధి కూడా లేదని అన్నారు.అధికార కాంగ్రెస్ పక్షం ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచడం లేదని, ప్రతిపక్షం పెన్షన్ పెంచాలని ప్రభుత్వాన్ని అడుగడం లేదని అన్నారు.ఇలాంటి సందర్భంలో యాభై లక్షల మందిగా ఉన్న వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులు మరియు ఇతర పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టాడని అన్నారు. ఈ పోరాటం ఉదృత రూపం దాల్చకముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అన్ని రకాల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగులతో పాటు నిస్సహాయక స్థితిలో ఉన్న పెన్షన్ దారులకు పెన్షన్ పెంచకుండా ద్రోహం చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పాపం తాకుతుందని అన్నారు.దాని ఫలితం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ఉంటుందని అన్నారు. చేయూత పెన్షన్ పరిధిలో ఉన్న అన్ని రకాల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ రేపు 28వ తేదీన పట్టణంలో వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల సంగారెడ్డి జిల్లా సన్నాహక సభను నిర్వహిస్తున్నామని, దీనికి ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ గారు రాబోతున్నారని అన్నారు. కనుక జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అన్ని గ్రామాల నుండి పెన్షన్ దారులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో... జైరాజ్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు,నిర్మల్ మాదిగ ఎమ్మార్పీఎస్ మొగుడంపల్లి ఇంచార్జ్, రాజు మాదిగ,మున్ని భాయ్,ప్రదీప్ మాదిగ,ప్రశాంత్ మాదిగ లు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి ఆలయ బయట చెత్తాచెదారం

**గుమ్మడిదల రూరల్, జూలై 27 (సిరి న్యూస్):** వీరభద్ర స్వామి ఆలయ ప్రాంతంలో చెత్తాచెదారంతో నిండిపోతుంది. ఆలయంలోని చెత్తనంతా ఆలయం బయట ఉన్న వాహనాల పార్కింగ్ వద్ద చెత్తను పారవేయడం మూలాన ఈగల దోమలతో దుర్గంధ పూరిత వాసన వెదజల్లుతున్నాయి భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి ఆలయం బయట ఉన్న సత్రాలు సైతం పర్యవేక్షణ లేక పోవడం మూలాన చెత్తా చెదారంతోపాటు చెట్ల పోదలతో నిండిపోయాయి. ఆలయ అధికారులు తగు చర్యలు తీసుకొని భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుతున్నారు.





# దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- ఇస్నాపూర్ బీరప్ప దేవాలయం నిర్మాణానికి రూ. 10 లక్షల విరాళం
- ఘనంగా బీరప్ప విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



**పటాన్ చెరు, జూలై 27 (సిరి న్యూస్) :** మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవాటు చేసుకోవాలని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలో ని ఇస్నా పూర్ లో ఆదివారం బీరప్ప గుడి ప్రారంభించిన అనంతరం అయన మాట్లాడారు. నియోజక వర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు నిరంతరం సంపూర్ణ సహకార అందిస్తున్నా మని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే జి ఎం ఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ నిర్మాణానికి ఉడతా భక్తిగా పది లక్షల రూపాయల విరాళం అందించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం వ్యాప్తంగా ఇప్పటివరకు సొంత నిధులతో 200లకు పైగా దేవాలయాలు నిర్మించడంతో పాటు ప్రతి ఒక్కరిలో పరమత సహనం పెంపొంది స్తున్నామని తెలిపారు. నూతన దేవాలయా లకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామ న్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, దశరథ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# వీరభద్ర స్వామి ఆలయంలో శ్రావణమాస సందడి

- స్వామివారి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు



**గుమ్మడిదల, జులై 27 (సిరి న్యూస్) :** శ్రావణమాసం సందర్భంగా వీరభద్ర స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొన్నది. గుమ్మడిదల పురపాలక సంఘం లోని బొంతపల్లి భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకున్నారు.శ్రావణమాసంలో శుక్ర, శని, ఆది, సోమ వారం రోజులలో భక్తులు ఆలయాన్ని అధిక సంఖ్యలో సందర్శిస్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు భారీ సంఖ్యలో దర్శించుకున్నారు. స్వామి వారికి అభిషేకాలు భద్రకాళి అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, ధర్మ కర్తలు భాస్కర్ గౌడ్, ఆలయ సిబ్బంది సోమయ్య అర్చకులు పాల్గొన్నారు

# ఆదర్శనగర్ కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బందులు



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 27 (సిరి న్యూస్):** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల ఆదర్శనగర్ కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం కాలనీలోని సుమారు 30 మంది స్థానిక స్పెక్ట్రా పాఠశాల నుంచి బయలుదేరి బురదగా మారిన రోడ్డుపై నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీ నాయకులు కె.శంకర్, శ్రీకాంత్, రాంచందర్, శ్రీనివాస్, బలరాం, దమ్లా నాయక్ మాట్లాడుతూ కాలనిలోని ప్రధాన రహదారుల రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని, ఎక్కడ చూసినా గజంకు ఒక గుంతలే దర్శనమిస్తూ వాహన దారులను, కాలి నడక వారిని భయాందోళనకు గురి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కరించాలని కోరుతూ మార్చ్ 3న సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన అధికారులు స్పందించడం లేదని వారు తెలిపారు. కాలనీ లోని డ్రైనేజీలు తరచుగా మూసుకుపోతున్నాయని, భారీ వర్షాల సమయంలో నీరు నిలిచిపోయి రోడ్డుపైకి వస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా స్పెక్ట్రా స్కూల్ నుండి చౌరస్తాకు వెళ్లే రోడ్ అనేక గుంతలు ఏర్పడి బురదమయంగా మారడంతో విద్యార్థులు నాన్న అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు పన్నులు కడుతున్నప్పటికీ మా సమస్య ఎందుకు పరిష్కరించరని వారు ప్రశ్నిస్తున్నారు. జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ, మున్సిపల్ కమిషనర్ స్పందించి కాలనీలోని సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్, నరసింగ్,మాణిక్ రెడ్డి, కిషన్, జయశ్రీ ,లక్ష్మి , సుశీల్ , హర్షద్ లు కాలనీవాసులు పాల్గొన్నారు.

# మూల మలుపు టిఫిన్ సెంటర్‌తో ట్రాఫిక్ సమస్యలు



**జహీరాబాద్ జూలై 27 (సిరి న్యూస్) :** జహీరాబాద్, పట్టణం బస్టాండ్ ఎదురుగా ఉన్న సింధు టిఫిన్ సెంటర్ ముందు పార్కింగ్ వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు ప్రయాణికులు మొర పెట్టుకుంటున్నారు. టిఫిన్ చెయ్యడానికి వచ్చిన ప్రజలు వారి వాహనాలను టిఫిన్ సెంటర్ ముందు ఉన్న జాతీయ రహదారి 65 పై నిలుపుతున్నారు. జాతీయ రహదారి, బస్టాండ్ ముందు, మూల మలుపు కావడంతో అక్కడ ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీసు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా కొనసాగుతున్న నిరాహార దీక్షలు




**గుమ్మడిదల, జులై 27 (సిరి న్యూస్) :** డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా 173 రోజులుగా రిలే నిరాహార దీక్షలు యధావిధిగా కొనసాగుతున్నాయి.గుమ్మడిదల మండల పరిధిలోని ప్యారానగర్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న డంపియాడును పూర్తిగా ఎత్తివేయాలని నల్లవల్లి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గత 173 రోజుల నుండి నల్లవల్లి గ్రామ ప్రజలకు డంపింగ్ యార్డ్ విషయంలో భయాందోళనకు గురవుతూనే ఉన్నారు. పూర్తిస్థాయిలో డంపింగ్ యార్డ్ ఎత్తివేస్తేనే తమ బతుకులు బాగుపడతాయని లేదంటే ప్రశ్నార్థకంగా మారిపోతాయని భయాందోళనలో ఉన్నామని గ్రామస్తులు తెలిపారు. 173 రోజులుగా గ్రామాలలో ఆందోళన చేస్తున్న ప్రభుత్వం నుండి గాని అధికారుల నుండి గాని ఇప్పటివరకు ఇలాంటి స్పష్టమైన హామీ రాలేదని అన్నారు. మా గ్రామ సమీపంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తున్నందున సమస్య మాది అంటూ నల్లవల్లి గ్రామస్తులుగా ఆందోళన చేస్తున్నామని తెలిపారు. ఏ గ్రామ ప్రజలు, రాజకీయ నాయకులు మద్దతు ఇచ్చిన ఇయ్యకపోయినా తాము పోరాడి డంపింగ్ యార్డ్ ను ఎత్తివేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని గ్రామస్తులు తెలిపారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన తమ పోరాటం కొనసాగుతుందని గ్రామ సమీపం నుండి డంపింగ్ యార్డ్ ను తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని జేఏసీ నాయకులు తెలిపారు.

# గుర్తు తెలియని మృత దేహం లభ్యం

**పటాన్ చెరు, జూలై 27 (సిరి న్యూస్) :** పటాన్ చెరు మండల పరిధిలో ని ఇస్నాపూర్ శివారులో మగ వ్యక్తి మృత దేహం లభ్య మైనట్లు స్థానిక ఎస్ ఐ సుభాష్ తెలిపారు. ఇస్నాపూర్ గ్రామ శివారులోని పాశమైలారం రేణుక ఎల్లమ్మ గుడి ముందర రోడ్డు పక్కన ఇది లభ్యం అయినట్లు తెలిపారు. మృత దేహం హైటెన్షన్ స్తంభం కి ఉన్న కేబుల్ వైర్ తో ఉరి వేసుకుని చనిపోయినట్లు కనబడుతున్నట్లు తెలిపారు. ఈ వ్యక్తి వయస్సు సుమారు 30-40 సంవత్సరాలు లోపు ఉంటుందన్నారు. అతని ఒంటి మీద హాఫ్ బనియన్, నైట్ ప్యాంట్, కుడి చేయి కి రాగి కడియం, రబ్బర్ చెప్పులు ధరించి ఉన్నాడన్నారు. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే కింది నంబర్లను సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు.

8712581506, 87126 61839

# సంగారెడ్డిలో సీపీఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 27 (సిరి న్యూస్) :** సమాజంలో దోపిడీ అణచివేత పోవాలన్నా సమ సమాజం రావాలన్నా అది కేవలం మార్క్సిస్టు సిద్ధాంతం ద్వారానే సాధ్యమని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. ఆదివారం సీపీఎం జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం కార్యాలయం వద్ద జెండవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ ప్రపంచమంతా శాస్త్రీయంగా అభివృద్ధి చెందుతుంటే మన దేశంలో మాత్రం మూఢాచారాలకు పెద్దపీట వేస్తూ బీజేపీ పాలన చేస్తోందన్నారు. సమాజంలో సామాజిక అసమానతలు, మహిళలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయ డంలో ఊగిసలాడుతుందన్నారు. ఈ ప్రభుత్వంలో కూడా అభివృద్ధి పేర పేదల భూములు బలవంతంగా గుంజు కుంటున్నారని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం, మా ణిక్, సాయిలు, రాంచందర్, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వ గంగాధర దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవం



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 27 (సిరి న్యూస్) :** సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామంలో శ్రీ విశ్వ గంగాధర దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా ఈరోజు దేవాలయ ప్రాంగణంలో నూతనంగా మహాగణపతి విశాలాక్షి కాశీ విశ్వనాథ స్వామి నందీశ్వర శ్రీ గురు గంగాధర మహా స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు షటస్థల బ్రహ్మ 108శ్రీ శ్రీశ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో షటస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ వీరేశ్వర శివాచార్య మహా స్వామి, అవధూత దత్తగిరి మహారాజ్ బర్దిపూర్, పాల్గొని గురు గంగాధర స్వామి నడయాడిన ప్రాంతము అంతా భక్తితో విరాజిల్లింది విరాజిల్లుతుంది కూడా అని అన్నారు. వారి పరంపరలు శివయోగి శివాచార్య మహాస్వామి వారు వారు చూపిన టువంటి భక్తి మార్గాన్ని ప్రతి గ్రామంలో ప్రతి పట్టణంలో ఆచరింపజేసినటువంటి ఘనత వారికే దక్కుతుంది అని పూజ గురువర్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకు గ్రామ ప్రజలు భక్తులు అర్చక స్వాములు పాల్గొన్నారు.

# లేబర్ కోర్టు రద్దుచేసే వరకు నిరంతరం పోరాటం

- **ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్**




**సంగారెడ్డి ప్రతినిధి, జులై 27 (సిరి న్యూస్) :** ఏఐటియుసి సంగారెడ్డి జిల్లా నాల్గవ మహాసభ సందర్భంగా మహాసభను ఉద్దేశించి మాట్లాడుతూ లేబర్ కోర్టు రద్దు చేసే వరకు నిరంతరం పోరాటం పెంచిన పని గంటల్ని వెంటనే తగ్గించాలి ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ మాట్లాడుతూ కార్మికులు నిరంతరం పనిచేస్తున్న పని భద్రత ప్రదేశాలలో భద్రత కరువైందన్నారు. యజమాన్యం కార్మికుడికి దోపిడీకి పాల్పడుతుందన్నారు. యజమాన్యం కార్మికుడికి భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలన్నారు అసంఘంకిత కార్మికులకు ఈఎస్ఐ పిఎస్ సౌకర్యాలు కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న కార్మికులు అందరికీ భద్రత కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీ ఆశా మధ్యాహ్న భోజనం గ్రామపంచాయతీ మున్సిపల్ హాస్పిటల్లో పనిచేస్తున్న సిబ్బంది వీరందరి కూడా కనీస వేతనాలు అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నర సింహ, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాధిన్ ఆనంద్, జిల్లా అధ్యక్షులు సాయిలు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, ఏఐటీ యూసీ నాయకులు వెంకట్రాజ్యం, రెహమాన్, ఆనంద్, చిరంజీవి, లక్ష్మి, శివ శంకర్, శంకరప్ప, లింగమయ్య పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పెద్దారెడ్డిపేట కుమ్మరి లింగయ్య పరామర్శ

- **ఆర్థిక సాయం అందజేత**



**పుల్కల్ జులై 27 (సిరి న్యూస్) :** పుల్కల్ మండల్ పెద్దారెడ్డిపేట గ్రామానికి చెందిన కూనదొడ్డి అనుసమ్మ వయసు 65 అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం కుటుంబ సభ్యులు లింగయ్య కి తెలియజేయగా అనుసమ్మ మరణం చాలా బాధాకరం వారి కుటుంబానికి తీరని లోటు అని విచారం వ్యక్తం చేశారు ఆ కుటుంబానికి లింగయ్య ఎల్లప్పుడు ఎల్లవేళలా అండగా ఉంటానని ధైర్యం చెబుతూ లింగయ్య వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు . పెద్దారెడ్డిపేట గ్రామ పెద్దలు. మొగులయ్య, దశరథ్, ప్రభాకర్,మల్లేశం,లక్ష్మయ్య, వీరయ్య, యేసయ్య, దుర్గయ్య శంకర్ రమేష్ యాదయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఇట్టి ఆర్థిక సాయం అందజేసినందుకు కుమ్మరి లింగయ్య కి గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జోరుగా పేకాట



**న్యాల్కల్ జూలై 27 (సిరి న్యూస్) :** న్యాల్కల్ మండలం ఖలీల్ పూర్ గ్రామ పరిధిలో హైదరాబాద్ పట్టణానికి చెందిన మాదాసు శివానంద గారి యొక్క చెరుకు తోట మధ్యలో గల ఖాళీ స్థలంలో లో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు హద్దునూర్ ఎస్సై మరియు సిబ్బంది కలిసి రైడ్ చేసినారు. ఐదుగురు జూదరులు పేకాట ఆడుతుండగా పోలీసు వారు పంచుల సమక్షంలో 52 పేకాట ముక్కలను 17000 డబ్బులు వారు వాడుతున్న ఐదు మొబైల్ ఫోన్లను స్వాధీనపరచుకొని కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి చట్ట వ్యతిరేక చర్యలు ఎవరు చేసినా చట్టాన్ని అనుసరించి వారిపై తగిన చర్య తీసుకుంటామని పోలీసువారి పోలీసులు తెలియజేయడమైనది. నేర నివారణలో ఇటువంటి సంఘటనలు ఇటువంటి నేరాలు జరగకుండా పోలీసు వారికి ముందస్తు సమాచారం అందించగలరని పోలీసు వారి విజ్ఞప్తి.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.